
మన
# క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

**నేటి మాట**

మందలో ఒకరిగా ఉండకు. వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించు




-స్వామి వివేకానంద

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 63 | గురువారం 19 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..

- తెలంగాణలో రెండుస్థానాలకు ఎన్నికలు
- ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల
- మార్చి 16న పోలింగ్, అదే రోజు కౌంటింగ్
- ఏప్రిల్ 9తో ముగియనున్న ఎంపీల పదవీకాలం
- దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు పోలింగ్



भारत निर्वाचन आयोग
Election Commission of India

निर्वाचन सदन
NIRVACHAN SADAN
अशोक रोड, नई दिल्ली- 110001
ASHOKA ROAD, NEW DELHI-110001

No. ECI/PN/21/2026

Dated: 18th February, 2026

PRESS NOTE

Subject: Biennial Elections to the Council of States to fill the seats of members retiring in April, 2026.

The term of office of 37 members of the Council of States elected from 10 States is due to expire in April 2026, as detailed in Annexure 'A'.


2. Now, the Commission has decided to conduct biennial elections to the Council of States for those 37 seats as per the following programme:

| Sl. No. | Events | Dates |
|---|---|---|
| 1. | Issue of Notifications | 26th February, 2026 (Thursday) |
| 2. | Last date of making nominations | 05th March, 2026 (Thursday) |
| 3. | Scrutiny of nominations | 06th March, 2026 (Friday) |
| 4. | Last date for withdrawal of candidatures | 09th March, 2026 (Monday) |
| 5. | Date of Poll | **16th March, 2026 (Monday)** |
| 6. | Hours of Poll | 09:00 am- 04:00 pm |
| 7. | Counting of Votes | 16th March, 2026 (Monday) at 05:00 pm |
| 8. | Date before which election shall be completed | 20th March, 2026 (Friday) |

3. The Commission has directed that only integrated violet colour sketch pen(s) of pre-fixed specification, provided by the Returning Officer, shall be used for the purpose of marking preference(s) on the ballot paper. No other pen shall be used for marking preferences in the above said elections.

4. Adequate measures for close monitoring of the election process by appointing observers shall be taken to ensure free and fair election.

(RAJESH KUMAR SINGH)
UNDER SECRETARY



ANNEXURE- 'A'

| Sl No. 1 | State 2 | Name of Member (Sh./Smt./Ms.) 3 | Date of Retirement 4 |
|---|---|---|---|
| 1. | Maharashtra | Karad, Dr. Bhagwat Kishanrao | 02.04.2026 |
| 2. | | Khan, Dr. (Smt.) Fauzia Tahseen Ahmed | |
| 3. | | Chaturvedi, Priyanka Vickram | |
| 4. | | Pawar, Sharadchandra Govindrao | |
| 5. | | Patil, Dhairyashil Mohan | |
| 6. | | Patil, Rajani Ashokrao | |
| 7. | | Athawale, Ramdas Bandu | |
| 8. | Odisha | Mamata Mohanta | 02.04.2026 |
| 9. | | Muzibulla Khan | |
| 10. | | Sujeet Kumar | |
| 11. | | Niranjan Bishi | |
| 12. | Tamil Nadu | N.R. Elango | 02.04.2026 |
| 13. | | P. Selvarasu | |
| 14. | | M. Thambidurai | |
| 15. | | Tiruchi Siva | |
| 16. | | Dr. Kanimozhi NVN. Somu | |
| 17. | | G.K. Vasan | |
| 18. | West Bengal | Saket Gokhale | 02.04.2026 |
| 19. | | Ritabrata Banerjee | |
| 20. | | Bikash Ranjan Bhattacharyya | |
| 21. | | Mausam Noor *(vacant w.e.f. 05.01.2026)* | |
| 22. | | Subrata Bakshi | |
| 23. | Assam | Rameswar Teli | 09.04.2026 |
| 24. | | Bhubaneswar Kalita | |
| 25. | | Ajit Kumar Bhuyan | |
| 26. | Bihar | Amarendra Dhari Singh | 09.04.2026 |
| 27. | | Prem Chand Gupta | |
| 28. | | Ramnath Thakur | |
| 29. | | Upendra Kushwaha | |
| 30. | | Haribansh Narayan Singh | |
| 31. | Chhattisgarh | Kavi Tejpal Singh Tulsi | 09.04.2026 |
| 32. | | Phulo devi Netam | |
| 33. | Haryana | Kiran Choudhry | |
| 34. | | Ram Chander Jangra | |
| 35. | Himachal Pradesh | Indu Bala Goswami | |
| 36. | Telangana | Dr. Abhishek Manu Singhvi | |
| 37. | | K.R. Suresh Reddy | |

2 లో

## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

- జడ్జిలు, సిబ్బందిని బయటకు తరలింపు
- బాంబు స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు
- సైబర్ సెల్ దర్యాప్తు ప్రారంభం
- ఆర్డీఎక్స్ పేలుళ్ల హెచ్చరిక
- మెయిల్ పంపిన వారిపై గాలింపు




2 లో

## వచ్చే నెల నుంచి మహిళలకు ఆర్టీసీ స్మార్ట్ కార్డులు


- ఫేక్ ఆధార్‌లకు చెక్ పెట్టే చర్యలు
- మూడు డిజైన్లలో ఒకటి ఫైనల్
- ఏసీ, లగ్జరీ బస్సుల్లో డిస్కౌంట్
- ఓఆర్‌ఆర్‌లో ఈవీ బస్సుల ప్రోత్సాహం




2 లో

## ఆన్‌లైన్‌లో కత్తులు కొనుగోలు చేసి హత్యలు.. బ్లింకిట్‌పై కేసు నమోదు

- ఆన్‌లైన్ కొనుగోలు ద్వారా హత్యలకు సంబంధం
- హత్యకేసుల్లో ఉపయోగించిన చాకుల వివరణ
- ఆన్‌లైన్ విక్రయాలపై నియంత్రణలు ఉల్లంఘన
- రెయిడ్‌లో 55కు పైగా చాకులు స్వాధీనం





2 లో

# నేడు ఢిల్లీలో ఏఐసీసీ సమావేశం.. మంత్రులకు కొత్త టెన్షన్

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఢిల్లీ మీటింగ్.. ఇప్పుడు రాష్ట్ర మంత్రుల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈనెల 19న ఏఐసీసీ నేతలు.. సీఎం, పీసీసీ చీఫ్‌తో పాటు మంత్రులతో ఢిల్లీలో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వ పరిస్థితులపై సమీక్షించనున్నారు. వారి వద్ద ఉన్న ప్రొగ్రెస్ రిపోర్ట్ ఆధారంగా.. ఒక్కో మంత్రిని విడివిడిగా పిలిచి మాట్లాడనున్నారు. దీంతో అసలు ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరగనున్నది? అధిష్టానం ఎవరికి క్లాస్ తీసుకుంటుంది? ఎవరిని మెచ్చుకుంటుంది? అసలు తమ ప్రొగ్రెస్ రిపోర్ట్‌లో ఏముంది? అనే టెన్షన్ మంత్రుల్లో నెలకొన్నది. తమ పనితీరుపై హైకమాండ్ రెస్పాన్స్ ఎలా ఉంటుందోనని మెజార్టీ మంత్రుల్లో ఆందోళన కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే బుధవారం సాయంత్రం వారంతా ఢిల్లీకి చేరుకున్నారు. జూబ్లీహిల్స్ బైపోల్, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వారి పనితీరుపైనా సమీక్ష ఉంటుందని సమాచారం.

**చిట్టా విప్పనున్న హైకమాండ్..**

మంత్రుల పెర్ఫార్మెన్స్‌పై అధిష్టానం వద్ద ఇప్పటికే పలు నివేదికలు ఉన్నట్లు తెలిసింది. మంత్రులు, పార్టీ అధ్యక్షుడి పనితీరుపై పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పిస్తున్నారు. ఈ మధ్య ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ సైతం మినిస్టర్ల పెర్ఫార్మెన్స్‌పై హైకమాండ్‌కు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. అధిష్టానం సైతం ఆ రెండు నివేదికలతో సంబంధం లేకుండా ప్రత్యేక దూతల ద్వారా మరో నివేదిక తెప్పించుకున్నట్లు ప్రచారం జరుగుతున్నది. వాటన్నింటినీ స్టడీ చేసిన ఏఐసీసీ నేతలు.. మంత్రుల పనితీరుపై ఓ అవగాహనకు వచ్చినట్లు సమాచారం.



2 లో

## ఇండియా, ఫ్రాన్స్ మధ్య 20కి పైగా ఒప్పందాలు !

నరేంద్ర మోదీ-ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భేటీ

రక్షణ, ఏఐ రంగాల్లో కీలక నిర్ణయాలు

హెలికాప్టర్ల సంయుక్త తయారీ ప్రకటన



2 లో

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఇండియా, ఫ్రాన్స్ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. వాణిజ్యం, రక్షణ, ఖనిజాలు, సాంకేతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంచుకోవాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్, ఇండియా ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు ఇండియాలో పర్యటించారు ఇమ్మానుయేల్ మాక్రాన్.

# త్రై కమిషనరేట్లలో ఎన్నికలకు సన్నద్ధం




- టీసీయూఆర్ పరిధిలో ఎన్నికల కసరత్తు
- 100 రోజుల ప్రణాళికకు సీఎం ఆదేశాలు
- మూడు కార్పొరేషన్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్
- గ్రేటర్‌లో పాత ఫలితాలపై కొత్త వ్యూహం
- జలమండలి, హైడ్రా కార్యక్రమాలకు కొనసాగింపు
- శానిటేషన్, రోడ్లు, ఈ-వేస్ట్ డ్రైవ్‌కు ప్రాధాన్యం
- ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ

మిగతా 2 లో

**న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను దక్కించుకున్నది. ఇదే జోష్‌తో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతోపాటు గ్రేటర్ ఎన్నికలు సైతం నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ముఖ్యంగా తెలంగాణ కోర్ అర్బర్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని మూడు మున్సిపల్ కమిషనరేట్లలో పాగా వేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించిందనే చెప్పాలి. అందుకనుగుణంగానే ఈ మూడు కార్పొరేషన్లలో 100 రోజుల ప్రణాళిక అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్టు అధికారులు చెబుతున్నారు.

## మెట్రోరైలు మార్గాల్లో అభివృద్ధి..

- హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్-2050
- మెట్రో రెండో దశపై దృష్టి
- టీఓడీ విధానంతో పట్టణాభివృద్ధి
- 9 మార్గాల్లో అభివృద్ధి ప్రణాళికలు
- ఎస్ఆర్ నగర్, ఎల్బీనగర్‌లో లోకల్ ప్లాన్స్




2 లో

## రాహుల్ గాంధీ దేశ భద్రతకు ప్రమాదకరం

- కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీపై భద్రత వ్యాఖ్యలు
- లోక్‌సభలో అనర్హత డిమాండ్
- బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ఆగ్రహం



2 లో

# స్టూడెంట్ లీడర్స్ కిడ్నాప్ కేసు

## మంచు మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురు

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మోహన్ బాబు యూనివర్సిటీ ఛాన్సలర్ మంచు మోహన్ బాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. స్టూడెంట్ యూనియన్ లీడర్స్ కిడ్నాప్ కేసులో తనను అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలని కోరుతూ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీనితో పాటు వివాదానికి సంబంధించిన అనుబంధ పిటిషన్‌ను కూడా కొట్టివేస్తూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. విచారణ సందర్భంగా పోలీసులు కోర్టుకు కీలక ఆధారాలను సమర్పించారు. కిడ్నాప్ ఘటనకు ముందు ఆ తర్వాత యూనివర్సిటీ పీఆర్‌వో సతీష్‌తో మోహన్ బాబు నిరంతరం ఫోన్‌లో మాట్లాడినట్లు, వారిద్దరి మధ్య మెసేజ్‌లు కూడా మారినట్లు పోలీసులు కాల్ డేటా, వాట్సాప్ చాట్ వివరాలను చూపించినట్లు కోర్టు పేర్కొంది. ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి కేసుకు సంబంధించిన మెయిన్ పిటిషన్‌పై పూర్తి స్థాయి విచారణ జరపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేసు తదుపరి విచారణను మార్చి 3వ తేదీకి వాయిదా వేశారు.

ఈ వివాదం మూలం గత కొన్నేళ్లుగా మోహన్ బాబు యూనివర్సిటీ చుట్టూ తిరుగుతోంది. ముఖ్యంగా ఫీజుల పెంపు, ఇతర విద్యార్థి సమస్యలపై ఇప్పటికే పలుమార్లు వివాదాలు చెలరేగగా, కోర్టుల దాకా వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఫీజుల పెంపు , విద్యార్థుల సమస్యలపై నిరసన తెలిపిన విద్యార్థి సంఘం నాయకులు గుర్తుతెలియని వ్యక్తుల చేత కిడ్నాప్‌కు గురయ్యారనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో వివాదం మరింత ముదిరింది.



2 లో

# ఇక దేశీయంగా హామర్ క్షిపణులు, హెచ్125 హెలికాప్టర్ల ఉత్పత్తి

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత్, ఫ్రాన్స్ మధ్య సైనిక సంబంధాలు మరిత బలపడ్డాయి. అయితే ఫ్రాన్స్ సహకారంతో ఇండియా స్వదేశీయంగా హామర్ క్షిపణు లను ఉత్పత్తి చేయనున్నది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రన్, ప్రధాని మోదీ మధ్య దీనిపై ఒప్పందం కుదిరింది. గత ఏడాది ఆపరేషన్ సింధూర్ సమయంలో హామర్ మిస్సైల్‌ను ఇండియా వాడింది. హామర్‌ను.. హైలీ ఎజైల్ మోడ్యులార్ మునిషన్ ఎక్స్‌టెండెడ్ రేంజ్ క్షిపణిగా పిలుస్తున్నారు. ప్రస్తుత భారత వైమానిక దళం వద్ద ఉన్న రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణులను జోడించారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ సంయుక్తంగా ఈ క్షిపణులను డెవలప్ చేయనున్నాయి.

తాజాగా 114 రఫేల్స్ కొనుగోలు కోసం రక్షణ శాఖ క్లియరెన్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ యుద్ధ విమానాల కోసం కూడా అదనంగా హామర్ క్షిపణులను తయారు చేయాల్సి ఉంటుంది.



స్వదేశీ తేజస్ యుద్ధ విమానాలకు కూడా హామర్ క్షిపణులను ఫిక్స్ చేయనున్నారు. మేకిన్ ఇండియా ప్రోగ్రామ్‌లో భాగంగా హెచ్125 హెలికాప్టర్లను కూడా ఉత్పత్తి చేయనున్నారు. హెలికాప్టర్ అసెంబ్లింగ్ యూనిట్‌ను కర్నాటకలోని వేమగాల్‌లో ప్రారంభించారు. యురోపియన్ సంస్థ ఎయిర్‌బస్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంయుక్తంగా హెచ్125 హెలికాప్టర్లను అభివృద్ధి చేయనున్నాయి.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు జైలు శిక్ష

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కోర్టు ధిక్కరణ కేసులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు రాష్ట్ర హైకోర్టు ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది. భూ వివాదం కేసులో గతంలో కోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని(కోర్టు ధిక్కరణ) ధర్మాసనం ఆదేశాలలో పేర్కొంది. కలెక్టర్ కోర్టు ఆదేశాలను పట్టించుకోలేదని ఆరోపిస్తూ మెదక్ జిల్లా బోనాల్ గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం తీర్పు వెలువరించింది. తీర్పుపై అప్పీలు చేసుకునేందుకు కలెక్టర్‌కు కోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది. అంతవరకు శిక్ష అమలును తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# రాహుల్ గాంధీ దేశ భద్రతకు ప్రమాదకరం

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ భద్రతలకు ప్రమాదమని.. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని, దేశ భద్రతకు ఆయన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిగా మారారని మండిపడ్డారు. దేశీయంగానే కాకుండా విదేశీ పర్యటనల్లో కూడా రాహుల్.. నక్సలైట్లు, తీవ్రవాదులు, జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో వరుసగా సమావేశమవుతున్నారని రిజిజు ఆరోపించారు.

మరోవైపు, బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సైతం రాహుల్ గాంధీపై లోక్‌సభలో అనర్హత వేటు వేయాలని కోరుతూ మోషన్ ప్రవేశపెట్టారు. జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని దూబే స్పీకర్‌ను అభ్యర్థించిన విషయం తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలుగు రాష్ట్రాల్లోని కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. తెలంగాణలోని నాంపల్లి సీబీఐ, కరీంనగర్ కోర్టులు, అటు ఏపీలో అనంతపురం, రాజమండ్రి సెంట్రల్ నజారత్ జిల్లా కోర్టులో బాంబులు పెట్టామని, మధ్యాహ్నం 12.05 గంటలకు ఇవి బ్లాస్ట్ అవుతాయని మెయిల్స్ రావడంతో పోలీసులు అలర్టయ్యారు. 12 ఆర్డిఎక్స్ బాంబులను కోర్టుల్లో పెట్టామని, ఇస్లామిక్ ప్రార్థనలకు ముందే అన్ని న్యాయమూర్తులను కోర్టుల నుంచి ఖాళీ చేయించండంటూ మెయిల్ లో పేర్కొన్నారు. దీంతో ఆయా కోర్టుల నుంచి జడ్జిలు, న్యాయవాదులు, పబ్లిక్ ను కోర్టుల ఆవరణల నుంచి బయటకు పంపి, బాంబు స్క్వాడ్స్ తో తనిఖీలు చేపట్టారు. ఇది కేవలం బెదిరింపు మెయిలేనా ? లేక ఏదైనా కేసును తప్పుదోవ పట్టించేందుకు ఇలా మెయిల్ పెట్టారా? అన్నదానిపై విచారణ చేస్తున్నారు. సైబర్ సెల్ అధికారులు ఈ మెయిల్ ఎక్కడి నుంచి, ఎవరు పంపారన్నదానిపై దర్యాప్తు చేపట్టారు.

# స్టూడెంట్ లీడర్స్ కిడ్నాప్ కేసు .. మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురు

మొదటి పేజీ తరువాయి

బాధిత విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయ్యింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులకు యూనివర్సిటీ పీఆర్వో సతీష్ పాత్రపై ప్రాథమిక ఆధారాలు లభించగా, ఆ తర్వాతి విచారణలో ఈ మొత్తం వ్యవహారంలో ఛాన్సలర్ మోహన్ బాబు ప్రమేయం ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమయ్యాయి. కిడ్నాప్ జరిగిన సమయానికి సంబంధించిన కాల్ డేటా, వాట్సాప్ చాటింగ్ ఆధారాలను పోలీసులు సేకరించి, వాటి ఆధారంగానే కేసులో ఆయనను నిందితుడిగా చేర్చే దిశగా ముందుకెళ్తున్నారు.

తనపై కక్షపూరితంగా కేసు నమోదు చేశారని, అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వాలని మోహన్ బాబు కోర్టును ఆశ్రయించినప్పటికీ, పోలీసుల వాదనలకు కోర్టు ప్రాధాన్యత ఇచ్చింది. దర్యాప్తులో లభించిన ఆధారాలు పరిశీలనీయమని భావించిన హైకోర్టు మధ్యంతర రక్షణ కల్పించాలన్న పిటిషన్‌ను తిరస్కరించింది. దీంతో కేసు పూర్తి స్థాయి విచారణకు దారి తీసింది. ప్రస్తుతం ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, తదుపరి విచారణలో ఏ విషయం వెలుగులోకి వస్తుందన్నదానిపై ఆసక్తి నెలకొంది.

# వచ్చే నెల నుంచి మహిళలకు ఆర్టీసీ స్మార్ట్ కార్డులు





న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని పొందేందుకు మహిళలకు స్మార్ట్ కార్డు జారీ చేసేందుకు ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. వచ్చే నెల నుంచి స్మార్ట్ కార్డులు ఇవ్వబోతున్నట్లు తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. తాజాగా ఓ మీడియా చానల్ తో మాట్లాడిన ఆయన.. ఇతర రాష్ట్రానికి చెందిన మహిళలు తెలంగాణ అడ్రస్‌తో ఫేక్ ఆధార్ కార్డులను తయారు చేసుకుని ఈ పథకం కింద ప్రయాణిస్తున్నారని, దీన్ని చెక్ పెట్టేందుకు త్వరలోనే స్మార్ట్ కార్డులను తీసుకువస్తున్నామన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డుల నమూనాగా మూడు డిజైన్లు సిద్ధం చేశామని, వీటిలో నుంచి ఒకదాన్ని ప్రభుత్వం ఫైనల్ చేయనుందని చెప్పారు. స్మార్ట్ కార్డులు వచ్చాక టికెట్ జారీ చేయడం కూడా మరింత సులభం అవుతుందన్నారు.

మార్చి నుంచి ఏసీ, ఈవీ బస్సుల్లో డిస్కౌంట్..

వేసవి సెలవుల దృష్ట్యా వచ్చే మార్చి 1 నుంచి ఏసీ, మిగతా లగ్జరీ బస్సుల్లో డిస్కౌంట్ ఇవ్వబోతున్నట్లు నాగిరెడ్డి తెలిపారు. వీటిల్లోని టికెట్ ధరలు ఎక్స్‌ప్రెస్ టికెట్ ధరలతో సమానంగా తగ్గించే ప్రయత్నం చేస్తామన్నారు. పొల్యూషన్ నియంత్రించే భాగంగా ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రికల్ బస్సులే నడపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. పీఎంఈ డ్రైవ్ కింద త్వరలో రాష్ట్రానికికి 2,000 బస్సులు రాష్ట్రానికి రాబోతున్నాయన్నారు.

# ఆన్‌లైన్‌లో కత్తులు కొనుగోలు చేసి హత్యలు.. బ్లింకిట్‌పై కేసు నమోదు




న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ కు ఎదురుదెబ్బ తగిలింది. బ్లింకిట్ నుండి కొనుగోలు చేసిన చాకులతో మర్డర్లకు పాల్పడిన కేసులో ఢిల్లీ పోలీసులు ఈ సంస్థపై కేసు నమోదు చేశారు. ఆన్ లైన్ లో చేసిన ఆర్డర్?ను డెలివరి చేస్తే కేసు నమోదు చేస్తారా అనే సందేహం కలుగుతోందా? ఇక్కడే అసలు తిరకాసు ఉంది. ఇటీవల ఢిల్లీలో రెండు వేర్వేరు హత్యలు కలకలం రేపాయి. అయితే ఈ రెండు హత్య కేసుల్లో నిందితులు ఉపయోగించిన కత్తులను బ్లింకిట్ నుంచి కొనుగోలు చేసినట్లు తెలింది.

ఆన్ లైన్ విక్రయాలపై ఆంక్షలు: నిబంధనల ప్రకారం 7.62 సెంటీమీటర్ల పొడవు, 1.72 సెంటీమీటర్ల వెడల్పు గల బ్లేడ్లు ఉన్న ఫోల్డింగ్ పాకెట్ చాకులు మాత్రమే ఆన్‌లైన్‌లో విక్రయించాలి. కానీ ఈ హత్య కేసుల్లో నిందితులు ఉపయోగించిన చాకులు 8 సెంటీమీటర్ల పొడవు 2.5 సెంటీమీటర్ల వెడల్పుతో ఉన్నాయి. అయితే ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించకుండా బ్లింకిట్ వీటిని విక్రయించిందని ఆయుధ చట్ట ఉల్లంఘన కింద పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బ్లింకిట్ స్టోర్లపై రెయిడ్స్ నిర్వహించి 55 కు పైగా చాకులను స్వాధీనం చేసుకున్నారు.

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల.. తెలంగాణలో రెండుస్థానాలకు ఎన్నికలు

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం.. దేశవ్యాప్తంగా 37 మంది రాజ్యసభ ఎంపీల పదవీకాలం పూర్తికానుండగా.. ఆయా స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ రానుంది. మార్చి 5వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ, 6న స్క్రూటినీ, మార్చి 9వ తేదీ వరకూ నామినేషన్ల విత్ డ్రా జరగనున్నాయి. మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకూ పోలింగ్ జరగనుండగా, అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మార్చి 20వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా రాజ్యసభ్య ఎన్నికలు ముగియనున్నాయి. ఏప్రిల్ 9వ తేదీతో తెలంగాణ ఎంపీలైన కేఆర్ సురేష్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ పదవీకాలం పూర్తి కానున్నాయి. ఆ రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. కేఆర్ సురేష్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి, అభిషేక్ మను సింఘ్వీ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

మొత్తం 37 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటిలో ఏడు మహారాష్ట్ర, ఒడిశాలో మూడు, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లో ఆరేసి స్థానాలు, అస్సాంలో మూడు, బిహార్ లో నాలుగు, ఛత్తీస్ గఢ్ లో రెండు, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ లలో ఒక్కొక్క స్థానానికి, తెలంగాణలో రెండుస్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# మదనపల్లి చిన్నారి హత్యాచార నిందితుడి ఆత్మహత్య?



న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మదనపల్లిలో ఏడేళ్ల బాలికపై హత్యాచార ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కేసులో ప్రధాన నిందితుడైన కులవర్ధన్ ఓ చెరువులో శవమై తేలాడు. అన్నమయ్య జిల్లా కురబల కోట మండలం కనసానివారిపల్లి గ్రామంలో ఉన్న చెరువులో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ముదివేడు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని చెరువులో నుంచి బయటికి తీసి, మృతుడిని కులవర్ధన్ గా గుర్తించారు. అనంతరం డెడ్ బాడీని మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. మరోవైపు కులవర్ధన్ ఇంటివద్ద పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు. కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడా ? లేక ఎవరైనా హత్య చేశారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరోవైపు బాలిక మృతదేహానికి పోస్టుమార్టం పూర్తవ్వగా.. స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. కడప జిల్లా రాగిమానిదిన్నెపల్లెలో భారీ బందోబస్త్ నడుమ బాలిక అంత్యక్రియలు ముగిశాయి.

# నేడు ఢిల్లీలో ఏఐసీసీ సమావేశం.. మంత్రులకు కొత్త టెన్షన్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఒక్కొక్క మంత్రిని విడిగా పిలిచి ఆ నివేదికల్లోని నెగెటివ్ అంశాలపై వివరణ తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నది. కొంతమంది మంత్రులకు వ్యతిరేకంగా అధిష్టానానికి ఫిర్యాదులు సైతం అందినట్లు తెలిసింది. అందులో సహచర మంత్రుల కంప్లయింట్స్ సైతం ఉన్నట్టు సమాచారం. వీటన్నింటిపై అధిష్టానం వివరణ తీసుకునే చాన్స్ ఉంటుందనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతున్నది.

అవినీతి ఆరోపణలపై ఆరా..

మెజార్టీ మంత్రులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. కొందరైతే తమ శాఖల్లోని అవినీతికి తోడు తమ జిల్లాల్లో భూ వివాదాలు, రియల్ ఎస్టేట్, కన్ స్ట్రక్షన్ వ్యాపారులతో వాటాలు, ఇసుక మాఫియాతో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. కొందరు మంత్రులు అధికారులతో గొడవ పడటం, వారిని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నట్లు కంప్లయింట్స్ ఉన్నాయి. ఈ మధ్య తలెత్తిన కొన్ని వివాదాలు అటు ప్రభుత్వానికి, ఇటు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. వీటన్నింటిపై అధిష్టానం మంత్రుల నుంచి వివరణ తీసుకుంటుందని ప్రచారం జరుగుతున్నది.

శాఖల్లో ఫ్యామిలీల జోక్యంపై సీరియస్

కొన్ని శాఖల్లో మంత్రుల కంటే వారి కుటుంబసభ్యుల జోక్యమే ఎక్కువగా ఉన్నదనే ఫిర్యాదులు అధిష్టానానికి చేరినట్లు తెలిసింది. సంబంధిత శాఖలో ఏ చిన్న పని కావాలన్నా.. ఫ్యామిలీ మెంబర్స్ అనుమతి అవసరం అనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ప్రతి ఫైల్‌ను సన్నిహితులు మానిటరింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు చాలా కాలంగా ఉన్నాయి. వీటన్నింటిపై అధిష్టానం కౌన్సెలింగ్ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తున్నది.

మంత్రులపై చర్యలు ఉంటాయా?

ఢిల్లీ మీటింగ్ తర్వాత పనితీరు సరిగా లేని మంత్రులపై ఏం యాక్షన్ తీసుకుంటారు? కేబినెట్ నుంచి తప్పిస్తారా? కేవలం శాఖల మార్పు వరకే పరిమితం అవుతారా? అనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతున్నది. ప్రస్తుతం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉన్నాయి. ఆ తరువాత గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలు ఉంటాయి. ఈ ఎన్నికల తంతు పూర్తయిన తర్వాతే మంత్రివర్గం పునర్ వ్యవస్థీకరణ లేదా శాఖల మార్పుపై అధిష్టానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందనే చర్చ పార్టీ వర్గాల్లో ఉన్నది.

పీసీసీ చీఫ్ పనితీరుపై నివేదిక

పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మహేశ్ కుమార్ గౌడ్ వ్యవహరించిన తీరు పార్టీకి ఏ మేరకు ఉపయోగపడిందోననే అంశంపై కూడా అధిష్టానం ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నిర్వహించిన కార్యక్రమాలపై ఆరాతీయనున్నారు. అలాగే, ఏఐసీసీ పిలుపు ఇచ్చిన ప్రోగ్రామ్స్ ను ఏ మేరకు సక్సెస్ చేశారోననే అంశంపై కూడా హైకమాండ్ వద్ద నివేదిక ఉన్నట్లు తెలిసింది.

# ఇండియా, ఫ్రాన్స్ మధ్య 20కి పైగా ఒప్పందాలు !

మొదటి పేజీ తరువాయి

దాదాపు మూడు రోజుల పాటు ఇండియాకు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రాండ్ వెల్కమ్ చెప్పింది మోదీ ప్రభుత్వం. ఇక ఇండియాలో అడుగుపెట్టిన ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్, ఇండియా అభివృద్ధిపై సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య దాదాపు 20కి పైగా ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్, మోదీ సర్కార్ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. రఫెల్ యుద్ధ విమానాల నుంచి జలాంతర్గామి వరకు రెండు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మాక్రాన్ ప్రకటన చేశారు. ఫ్రాన్స్ తో ఇండియా రక్షణ ఒప్పందాన్ని పదేళ్లకు పునరుద్ధరించేలా రెండు దేశాలు తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇక ఈ ఒప్పందాల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా, ఫ్రాన్స్ సహకారంతో ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. డిజిటల్ సైన్స్, సాంకేతిక కేంద్రాన్ని, ఏరోనాటిక్స్ నైపుణ్యాలు పెంచడానికి జాతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. రక్షణ రంగంలో కూడా కీలక అడుగులు పడబోతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఎయిర్ బస్, టాటా అధునాతన వ్యవస్థతో కలిసి హెచ్ 165 హెలికాప్టర్లను తయారు చేస్తామని మోడీ, ఇమ్మానుయేల్ మాక్రాన్ ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. అత్యంత ఎత్తైన ఎవరెస్టు శిఖరం ఎత్తులో విహరించే హెలికాప్టర్లను తయారు చేసి ప్రపంచ దేశాలకు విక్రయిస్తామని కూడా వెల్లడించారు

# మెట్రోరైలు మార్గాల్లో అభివృద్ధి..

న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. అందుకనుగుణంగా హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్–2050 రూపొందిస్తున్నది. ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో మెట్రోరైలు రెండో దశ ప్రాజెక్టుపై దృష్టి సారించింది. దీనిలో భాగంగా హైదరాబాద్ మహానగరంలో ట్రాన్సిట్ - ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్ (టీఓడీ) విధానాన్ని రూపొందించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు 9 మార్గాలను గుర్తించారు. ఆ ఏరియాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కోసం లోకల్ ఏరియా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

ట్రాన్సిట్–ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్ (టీఓడీ) అనేది ప్రజా రవాణా కేంద్రాల చుట్టూ కేంద్రీకృతమై ఉన్న ప్రాజెక్టు. ఆఫీసులు, ఇంటికి నడుచుకుంటూ వెళ్లే విధంగా మిశ్రమ వినియోగ కమ్యూనిటీలను సృష్టించడంపై దృష్టి సారించిన ప్రణాళికా విధానం. ప్రైవేటు వాహనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించడం, శక్తిమంతమైన, నివాసయోగ్యమైన, స్థిరమైన పట్టణ వాతావరణాలను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశం. టీఓడీలో భూ వినియోగం, రవాణా ప్రణాళికను ఏకీకృతం చేస్తుంది. తరచుగా రవాణా స్టేషన్ల చుట్టూ అధిక సాంద్రతలు, మిశ్రమ వినియోగ అభివృద్ధి, పాదచారులకు అనుకూలమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రాధాన్యతగా ఉంటుంది.

హెచ్ఎండీఏ పరిధిలో 9 టీఓడీ మార్గా లను ప్రభుత్వం గుర్తించింది. మెట్రో రైలు మార్గాలతోపాటు హెచ్ఎండీఏ చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కారిడార్ సైతం ఉన్నది. ముఖ్యంగా మెట్రోరైలు మార్గాల్లో ఒక స్టేషన్ మరో స్టేషన్ మధ్య ఏరియాను అభి వృద్ధి చేయనున్నారు. దీనికి సంబంధించిన స్థానికంగా ఉండే అన్ని పరిస్థితులకనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని హెచ్ఎండీఏకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ముందుగా ఎస్ఆర్ నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో లోకల్ ఏరియా ప్ర ణాళికలను సిద్ధం చేసేందుకు హెచ్ఎండీ ఏ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతోపాటు రావిర్యాల నుంచి ఆమన్‌గల్ వరకు కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు మార్గంలో ప్రత్యేక ప్రణాళికలను రూపొందించనున్నారు.

# ట్రై కమిషనరేట్లలో ఎన్నికలకు సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి

దీనికి సంబంధించిన ప్రణాళికలు, పెండింగ్ పనులు, దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యలు, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, 100 రోజుల ప్రణాళికకు అవసరమయ్యే నిధుల వివరాలతో రిపోర్టు ప్రభుత్వానికి అందజేయాలని కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది.

తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ నామమాత్రంగానే ఉంది. 2009 జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, 2016, 2020 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. అయితే ఈ సారి మూడు కార్పొరేషన్లలో పాగా వేయడానికి కసరత్తు చేస్తోంది. అయితే 2014కు ముందుకు జీహెచ్ఎంసీలో ఒక్క కార్పొరేటర్ సీటు లేని 2016 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 99 కార్పొరేటర్ స్థానాలను దక్కించుకుని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నది. అందుకు 2016 లో బీఆర్ఎస్ ప్రభుత్వం స్వచ్ఛ హైదరాబాద్ పేరుతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించింది.

తడి, పొడి చెత్త పేరుతో ఇంటింటికి రెండేసి చెత్త డబ్బాలను పంపిణీ చేసింది. పారిశుధ్య నిర్వహణ, రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించింది. తర్వాత 2016 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బంపర్ మెజారిటీ సాధించింది. అదే తరహాలో అధికార కాంగ్రెస్ పార్టీ సైతం 100 రోజుల ప్రణాళిక పేరుతో ప్రజల్లోకి వెళ్లడానికి కసరత్తు చేస్తోంది. మూడు కార్పొరేషన్లలో జీహెచ్ఎంసీ మజ్లీస్ పార్టీకి పోయినా.. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)లను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ టార్గెట్ పెట్టుకున్నది. ముఖ్యంగా ఈ మూడింటిపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారని అధికారులు చెబుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జలమండలి 90 రోజుల ప్రణాళకను విజయవంతంగా అమలు చేసింది. మొదటి దశలో సీవరేజ్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రారంభించిన ప్రణాళిక మంచి ఫలితాలు ఇచ్చిందని అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు తాగునీటి సమస్యను తగ్గించడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసే విధంగా అవగాహన కల్పించడానికి మరో 90 రోజుల ప్రణాళిక రూపొందించింది.

చెరువులు, కుంటలకు నిలయమైన హైదరాబాద్‌లో వాటిని నామరూపాల్లేకుండా పోయాయి. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన హైడ్రాతో మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యంగా అంతరించిపోయిన చెరువులకు హైడ్రా జీవం పోసింది. బతుకమ్మ కుంటను పునరుద్ధరించిన విషయం తెలిసిందే. వీటితోపాటు కూకట్‌పల్లి నల్లచెరువు, ఉప్పల్ నల్లచెరువు, మాదాపూర్‌లోని తుమ్మిడికుంట, పాతబస్తీలోని బ్రమక్ద్దౌలా చెరువుల, సున్నం చెరువులకు సంబంధించిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

మూడు మున్సిపల్ కమిషనరేట్ల పరిధిలో 100 రోజుల ప్రణాళిక రూపకల్పన, అమలు తర్వాతనే ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రణాళికతో పాటు ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలను సైతం నిర్వహించే అవకాశముంది. ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి కార్యక్రమాలను సైతం నిర్వహించనున్నారు.

జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ ప్రాంతాల్లో 100 రోజుల ప్రణాళికను రూపొందించడంతో పాటు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు అధికారులు చెబుతున్నారు. మూడు కార్పొరేషన్ల పరిధిలో శానిటేషన్, రోడ్ల నిర్మాణం, స్ట్రీట్ లైట్ల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. ఈ ప్రణాళికలో శానిటేషన్, ఈ–వేస్ట్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలతోపాటు రోడ్ల నిర్వహణ, గుంతల పూడ్చివేత, నాలాల్లో పూడికతీత పనులు, స్ట్రీట్ లైట్ల నిర్వహణ వంటి పనులు చేపట్టనున్నారు. దీంతోపాటు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు, అవసరమయ్యే నిధుల వివరాలతో కూడిన రిపోర్టు తయారు చేయాలని కమిషనర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని పలువురు అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు కార్పొరేటర్లకు ఇన్ ఛార్జి మంత్రి ద్వారా ఇవ్వాల్సిన కోటి రూపాయలను సైతం ఈ సందర్భంగా ఇచ్చే అవకాశముందని, వీటిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా ఖర్చు చేయనున్నట్లు తెలిసింది.

# జమ్మూ కశ్మీర్‌లో బాంబు కలకలం.. నిర్వీర్యం చేసిన ఆర్మీ!




న్యూస్ డెస్క్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జమ్మూ కశ్మీర్‌లోని బాంబు కలకంగా మారింది. బుధవారం ఉదయం పూంచ్ జిల్లాలోని మెంధార్ సెక్టార్ పరిధిలో భద్రతా దళాలు సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా, రోడ్డు పక్కన అనుమానాస్పదంగా ఉన్న ఒక సంచీని గుర్తించారు. దానిని తనిఖీ చేయగా అందులో అత్యంత శక్తివంతమైన ఐఈడీ ఉన్నట్లు తేలింది. దీంతో భారీ ఉగ్రకుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. వెంటనే అప్రమత్తమైన సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

ఆర్మీకి చెందిన బాంబు డిస్పోజల్ స్క్వాడ్ హుటాహుటిన అక్కడికి చేరుకుని, ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఆ బాంబును నిర్మానుష్య ప్రాంతంలో సురక్షితంగా పేల్చివేసి నిర్వీర్యం చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. గత కొన్ని రోజులుగా జమ్మూ కశ్మీర్‌లో భద్రతా దళాలపై దాడులు చేసేందుకు ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని, అందుకే ఈ బాంబును అమర్చారని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో భద్రతను మరింత కఠినతరం చేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆర్మీ భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది.

## 7వ వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
## 7వార్డు కౌన్సిలర్ గనగాని శైలజ



మోత్కూర్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గనగాని శైలజ నర్సింహా శనివారం మీడియాతో మాట్లాడారు. తన గెలుపుకు సహకరించిన వార్డు ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి వార్డు అభివృద్ధికి వెచ్చిస్తానని ఆమె వివరించారు. ప్రజల కష్టాల్లో తోడుంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని ఆమె చెప్పారు. 7వ వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.7వ వార్డులోని ప్రతి గల్లీలో నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని, అధ్వానంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి మురుగు నీటి సమస్య లేకుండా చేస్తామని.వార్డులో చీకటి అన్నది లేకుండా ప్రతి వీధిలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామని, తాగునీటి సరఫరా మరియు పాలకు సంబంధించిన ఇబ్బందులను తక్షణమే పరిష్కరిస్తామని.అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని, పెన్షన్లు సకాలంలో అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

## రెండో వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా
## -కౌన్సిలర్ కుర్మిళ్ల ప్రమీల



మోత్కూర్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రెండో వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కుర్మిళ్ల ప్రమీల పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో రెండో వార్డు నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన రెండో వార్డు ఓటర్లకు, మహిళలకు, యువతకు మరియు పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం తన ఒక్కరిది కాదని, వార్డు ప్రజలందరి విజయం అని ఆమె కొనియాడారు.మురుగు కాలువల నిర్మాణం, రోడ్ల మరమ్మతులు మరియు వీధి దీపాల సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.వార్డు ప్రజలు ఏ సమయంలోనైనా, ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా నన్ను సంప్రదించవచ్చు. ప్రజలకు సేవ చేయడానికి నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.

## బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

### రూ.50 వేల జరిమానా విధించిన పోక్సో ప్రత్యేక కోర్టు

మరిపెడ, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన బాలికపై అత్యాచారం, హత్యకు సంబంధించిన దారుణ ఘటనలో నిందితుడికి మహబూబాబాద్ జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధిస్తూ కఠిన తీర్పు వెలువరించింది. 2021 సంవత్సరంలో బాధిత బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మారిపెడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. భారతీయ దండన చట్టం సెక్షన్లు 376(2)(ఎన్), 302 మరియు పోక్సో చట్టం-2012 సెక్షన్ 3 ఆర్/డబ్ల్యూ 4 కింద కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడైన ధర్మసోత్ రాజేష్ (22), తండ్రి మంగీలాల్, ధర్మారం తండా గ్రామం, మారిపెడ మండలం నివాసి అనే వ్యక్తిని కోర్టు దోషిగా నిర్ధారించింది. న్యాయమూర్తి ఎండీ . అబ్దుల్ రఫీ, సెక్షన్ 235(2) ప్రకారం యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా పోలీస్ అధికారులు ఎంతో శ్రమించి, ప్రతి ఆధారాన్ని శాస్త్రీయంగా సేకరించి, సాక్ష్యాలను పకడ్బందీగా సమర్పించారు. అప్పుడు దర్యాప్తు అధికారిగా పనిచేసిన సాగర్, సీఐ మారిపెడ ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని సూక్ష్మంగా పరిశీలించి, సాక్ష్యాలను బలంగా రూపొందించారు. కోర్టు లైజన్ అధికారిగా ఎన్ . జీనత్ (ఎస్.ఐ -డీసీఆర్బి) కోర్టు ప్రక్రియలో సమన్వయం నిర్వహించారు. బ్రీఫింగ్ అధికారిగా ఎస్ . రాజ్‌కుమార్ గౌడ్, సీఐ మరిపెడ సమగ్ర మార్గదర్శకత్వం అందించారు. కేసు డాక్యుమెంటేషన్ బాధ్యతలను సి.హెచ్ శ్రీనివాస్ (హెడ్ కానిస్టేబుల్--1777) సమర్థంగా నిర్వహించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య బలమైన వాదనలు వినిపించడం ద్వారా కేసు విజయవంతంగా ముగియడానికి కీలక పాత్ర పోషించారు. పోలీస్ బృందం నిరంతర కృషి, సమన్వయం, పట్టుదల ఫలితంగానే నిందితుడికి కఠిన శిక్ష పడిందని అధికారులు తెలిపారు. బాలలపై జరిగే ఘోర నేరాలకు చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ స్పష్టం చేసి ప్రజలలో నమ్మకం పెంచింది.

## భారత దేశ హిందూ ప్రజల హృదయ సామ్రాట్ - ఛత్రపతి శివాజీ

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు- డాక్టర్ దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్ 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్) భారత దేశ చరిత్రలో స్వరాజ్య స్థాపనకు ప్రతీకగా నిలిచి స్వ ధర్మాన్ని పాటిస్తూ పరమతసహనం కలిగిన మహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజు. ధైర్యం, ధర్మం, దూరదృష్టి, దేశభక్తి అనే నాలుగు స్తంభాలపై ఆయన నిర్మించిన స్వరాజ్యం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన వ్యక్తిత్వం, పరిపాలన, సైనిక వ్యూహాలు, సామాజిక దృక్పథం వంటి అంశాలను గుర్తు చేసుకుందాం

**జననం – బాల్యం:** 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని శివనేరి కోటలో శివాజీ జన్మించారు.

తల్లి జీజాబాయి ఆయనలో ధర్మభావం, దేశభక్తి నాటగా, గురువు దాదాజీ కొండదేవ్.యుద్ధకళలు, పరిపాలనా నైపుణ్యాలను బోధించారు. బాల్యంలోనే శివాజీ స్వరాజ్య స్వప్నాన్ని కలగన్నారు.

**స్వరాజ్య స్థాపన – ఒక విప్లవాత్మక ఆలోచన:** ఆ కాలంలో మొఘల్ ఆదిల్షాహీ సామ్రాజ్యాల ప్రభావం ఎక్కువగా ఉండేది. అటువంటి పరిస్థితుల్లో "హైందవ స్వరాజ్యం" అనే భావనను ప్రజల్లో నాటడం గొప్ప విప్లవాత్మక ఆలోచన.

ఇది కేవలం రాజకీయ స్వాతంత్ర్యం కాదు సాంస్కృతిక, ఆర్థిక స్వావలంబనకు కూడా పునాది.సైనిక ప్రతిభ – గెరిల్లా యుద్ధతంత్రం శివాజీ గెరిల్లా యుద్ధ విధానానికి ప్రఖ్యాతి గాంచారు. చిన్న దళాలతో వేగంగా దాడులు చేసి శత్రువును మోసగించడం ఆయన ప్రత్యేకత. అఫ్జల్ ఖాన్ తో జరిగిన సంఘటనలో ఆయన ధైర్యం, చాకచక్యం స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఔరంగజేబు వంటి శక్తివంతమైన చక్రవర్తిని సవాలు చేయడం ఆయన సంకల్పబలం.

**పరిపాలనా నైపుణ్యం:** శివాజీ పరిపాలనలో "అష్టప్రధాన మండలి" వ్యవస్థ అమలు చేశారు.

ఇది సమర్థమైన పరిపాలనకు దోహదపడింది. రైతుల సంక్షేమం, న్యాయపరమైన పన్నుల విధానం, స్త్రీల రక్షణ వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించారు. యుద్ధాల్లో కూడా స్త్రీలకు , నిరపరాధులకు హానిచేయవద్దని సైనికులకు కఠిన ఆదేశాలు ఇచ్చేవారు.

**పరమత సహనం – సామాజిక దృక్పథం:** శివాజీ హిందూ రాజుగా పేరుగాంచినప్పటికీ పరమత సహనానికి ప్రతీక. మసీదులు, ఖురాన్ పట్ల గౌరవం చూపారు. ఆయన సైన్యంలో ముస్లింలు కూడా కీలక స్థానాల్లో ఉన్నారు. ఇది ఆయన విశాల హృదయాన్ని తెలియజేస్తుంది.

**రాజ్యాభిషేకం – స్వాతంత్ర్యానికి ప్రతీక:** 1674లో రాయఘడ్ లో ఆయన పట్టా భిషేకం జరిగింది. ఇది స్వరాజ్య సాధనకు ప్రతీకగా నిలిచింది. ఒక సాధారణ జాగీర్దార్ కుమారుడు చక్రవర్తిగా అవతరించడం భారత చరిత్రలో అరుదైన ఘట్టం.




**ఆధునిక భారతానికి శివాజీ సందేశం:** స్వాభిమానం లేకుండా స్వాతంత్ర్యం అసాధ్యం. శక్తి, నీతి కలిసినప్పుడు మాత్రమే శాశ్వత విజయాలు సాధ్యమవుతాయి. సమర్థ నాయకత్వం ప్రజల సంక్షేమంతో ముడిపడి ఉండాలి. ఛత్రపతి శివాజీ మహారాజు కేవలం ఒక రాజు కాదు ఒక సిద్ధాంతం, ఒక ఉద్యమం, ఒక స్ఫూర్తి. ఆయన జీవితగాథ ధైర్యానికి, ధర్మానికి, దేశభక్తికి చిరస్మరణీయ నిదర్శనం. శివాజీ జయంతి సందర్భంగా ఆయన ఆలోచనలు, పరిపాలనా విలువలు మన జీవితాల్లో ఆచరణలోకి తీసుకురావడం ఆయనకు నిజమైన నివాళి అవుతుంది. "స్వరాజ్యం నా జన్మహక్కు" అనే భావనను కార్యరూపంలో చూపించిన మహానుభావుడిగా శివాజీ మహారాజు తరతరాలపాటు భారత చరిత్రలో ధ్రువతారగా ప్రకాశిస్తూనే ఉంటారు.

## మాత శిశు కేంద్రం భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

### నెల రోజుల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి
### వారం రోజుల్లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తా
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మాత శిశు కేంద్ర భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని,హాస్పిటల్ కావాల్సిన ఎక్యూప్ మెంట్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించండి.సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం సూర్యాపేట,మాత శిశు కేంద్రాన్ని, ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోదాడలో నవజాత శిశువును వదిలేసిన ఘటనపై జిల్లా కలెక్టర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అడ శిశువులను పుట్టగానే వదిలేయడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. సూర్యాపేట,ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఉయ్యాల ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైతే పిల్లలను వద్దనుకుంటారో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు, చేసిన ఉయ్యాలలో శిశువును ఉంచాలని సూచించారు. కోదాడలో నవజాత శిశువును కాపాడిన ఏ.ఎన్.ఎం ను కలెక్టర్ అభినందించారు. వచ్చే నెలలోపు మాత, శిశు కేంద్రం పైన నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పూర్తి చేసి, సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వచ్చే వారం మరోసారి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మాత శిశు కేంద్రంలో కావాల్సిన ఎక్యూప్ మెంట్ కొరకు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.సిబ్బంది సమయపాలన,పాటించాలని నిత్యం హాస్పిటల్ లో రోగులకు డాక్టర్లు అందుబాటులో, ఉండాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, సి.ఎస్. ఆర్ఎమ్ఓ జనార్దన్ రెడ్డి, డాక్టర్స్, డిడబ్ల్యూఓ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మ్డ్ విభాగం నుండి సివిల్ పోలీసులుగా బదిలీ

### శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి నరసింహ ఐ పి ఎస్




సూర్యాపేట, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జిల్లా ఆర్మ్డ్ పోలీస్,విభాగం (ఏఆర్) నందు కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నాగేశ్వరరావు, శ్రీధర్, భాస్కర్, వెంకటేశ్వర్లు, సోమయ్య, సుమన్, ఆనందరావు లు సివిల్ విభాగానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన, సిబ్బంది జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బదిలీ అయినా సిబ్బందికి, మిఠాయిలు పంచి ఎస్పీ, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్మ్డ్ విభాగం నందు క్రమశిక్షణతో,పని చేశారని అభినందించారు. శాంతి భద్రతల విభాగంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలందించడంలో ముందుండాలని,తెలియజేశారు. కొత్త బాధ్యతలను సామర్థ్యంతో, నైపుణ్యంతో నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ కలిగి కొత్త అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ, నేరాల నివారణ నేరాల చేదనలో నైపుణ్యం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్, ఆర్ఎస్ఐ అన్వర్, బదిలీ సిబ్బంది ఉన్నారు.

## సోనియా గాంధీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన యం ఆర్ చాయ్ హోటల్‌ను ప్రారంభించిన పుప్పాల భాస్కర్






కుత్బుల్లాపూర్ 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్) సూరారం పరిధిలోని సోనియా గాంధీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన యం ఆర్ చాయ్ హోటల్‌ను జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువ తలు ముందుకు వచ్చి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి వ్యాపార సంస్థలు స్థానికంగా ఉపాధి కల్పించడమే కాకుండా ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడతాయని అన్నారు.యం ఆర్ చాయ్ హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాజా బషీరుద్దీన్, రాణి, ఇర్ఫాన్, ఫిరోజ్, ఖాసిం, ఖాళీం, శివ గుప్తా, ఆసిఫ్, గణేష్, సాయి, రవి, డేవిడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొని హోటల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్



ఏపీ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు కు బెయిల్ దొరికింది. దీంతో బుధవారం సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. సత్తెనపల్లిలో సంక్రాంతి పండుగ రోజున లక్కీడ్రాలో అవకతవకలకు పాల్పడ్డారని చేసిన ఫిర్యాదు మేరకు గుంటూరు పోలీసులు రాంబాబును అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

అంతకు ముందే ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించిన కేసులో అరెస్టు చేసి జైలులో ఉంచగా అతడికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది . అయితే వెంటనే లక్కీ డ్రా కేసులో మళ్లీ అరెస్టు చేశారు. గత 18 రోజులుగా అంబటి జైలులో ఉన్నారు. అంబటి జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత మీడియాతో మాట్లాడారు.

తన ఇంటిపైన దాడి చేశారని, హింసించారని, భార్య, పిల్లలను తరిమారని ఆరోపించారు. అయినా వాటిని లెక్క చేయనని స్పష్టం చేశారు. ప్రజలు, ధర్మం తన వెంటే ఉన్నారని, పైన దేవుడు ఉన్నాడు. అన్నింటికి ఒకరోజు సమాదానం చెబుతాడని అన్నారు. ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కొనసాగిస్తుందని, బాధితులను జైలులో పెట్టి, క్రిమినల్స్‌ను బయట తిరుగనిస్తున్నారని దుయ్యబట్టారు.

# 22 ఏ జాబితా నుంచి ఆ భూముల తొలగింపు..!



ఏపీ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): 22ఏ జాబితా నుండి భూముల తొలగింపు మరింత సరళతరం చేస్తామన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్. ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.. పేదలకు లబ్ది చేకూరేలా నిషేధిత జాబితా భూములపై నిర్ణయం ఉంటుందన్నారు... అసెంబ్లీ సమావేశాల్లో రెవెన్యూశాఖ మంత్రి అనగాని.. 22 ఏ భూములపై స్పందించారు.. నిషేధిత జాబితా నుండి భూములను తొలగించే ప్రక్రియను మరింత సరళతరం చేస్తామన్నారు.. శాసనసభలో టీడీపీ ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భూ ఆక్రమణ, 22ఏ జాబితా నుండి తొలగింపు అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సమాధానమిస్తూ 22ఏ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూములను తొలగించేందుకు ఇప్పటికే మెమోను జారీ చేశామన్నారు. ఇందులో ఐదు రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు.

ఈ సందర్భంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు కలుగజేసుకొని 22ఏ నిషేధిత భూముల సమస్య రాష్ట్ర మంతా ఉందని, వీటి పరిష్కారానికి ప్రభుత్వం కూడా మంచి మార్గదర్శకాలు కూడా ఇచ్చిందని, ఇవి అమలయ్యేలా చూడాలని మంత్రి అనగానిని కోరారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ 22ఏ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూముల తొలగింపు ప్రక్రియను మరింత సులభతరం చేస్తామన్నారు. తమ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తాను, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకుంటూ ఒక టీమ్ గా ఏర్పడి 22ఏ భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని చెప్పారు. పేదలకు లబ్ది జరిగేలా, సామాన్యులు నష్టపోకుండా ఉండేలా 22ఏ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించమని ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు మార్గనిర్దేశం చేశారని, తాము ఆ దిశగా పని చేస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో 22ఏ భూముల తొలగింపునకు ఇచ్చిన ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక డ్రైవ్ చేపడతారని చెప్పారు. తిరువూరు మండలంలోని రామన్న పాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 22 లో ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణపై ప్రశ్న అడగగా ఆ భూములకు సంబంధించి కోర్టు కేసులు నడుస్తున్నాయని, కోర్టు తీర్పు వచ్చేంత వరకు ఎదురు చూడాల్సి ఉందన్నారు.

అలాగే విశాఖలో మాజీ సైనిక ఉద్యోగులకు అసైన్డ్ చేసిన భూముల అమ్మకాలకు సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మాజీ సైనికోద్యోగులకు కేటాయించిన భూములను పదేళ్ల తర్వాత వారు గానీ, వారి వారసులు గానీ అమ్ముకోవచ్చని, అయితే అలా కేటాయించిన భూముల్లో నీటి వనరులు ఉంటే కొన్ని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల రీత్యా, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని, అందుకే వాటిని నిషేధిత జాబితాలో పెట్టినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## హెరిటేజ్ సంస్థ ఇందాపూర్‌తో చీకటి ఒప్పందం : బొత్స సత్యనారాయణ



ఏపీ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుందని వైసీపీ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం దోచుకోవడమే లక్ష్యంగా పాలన కొనసాగుతుందని విమర్శించారు.

రూ. 320కి కొనుగోలు చేసే నెయ్యి రూ.700 కు పెంచడం వెనుక కారణం తెలియాలని అన్నారు. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ ఈసెం పవన్ కల్యాణ్‌కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని డిమాండ్ చేశారు . అసెంబ్లీలో చర్చకు రావాలని కోరితే ప్రభుత్వం వెనుకంజ వేస్తుందని దుయ్యబట్టారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని ఆరోపించారు.

రైతుల గిట్టుబాటు ధరల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని , నిరుద్యోగులు భృతి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. మంత్రి లోకేష్ అసెంబ్లీలో మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హోంమంత్రి ఆమెకు ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని అన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పి సొంతగా సంపదను పెంచుకుంటున్నారని వివరించారు.

# ఇంట్లో బాంబులా పేలిన ఫ్రిడ్జ్.. కాలి బూడిదైన వస్తువులు



ఏపీ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఇటీవల జోగులాంబ గద్వాల జిల్లాలో ఫ్రిడ్జ్ పేలి తల్లి, కుమారుడు మరణించిన సంగతి తెలిసిందే. ఇంటిముందు దుకాణంలోని ఫ్రిడ్జి పేలడంతో పక్కనే ఉన్న తల్లి, కుమారుడికి తీవ్రగాయాలై చనిపోయారు. కాగా ఏపీలోని పశ్చిమ గోదావరిలోనూ అలాంటి ఘటనే చోటు చేసుకుంది. మొగల్తూరు మండలం కొండవారిపాలెంలో ఓ ఇంట్లో ఫ్రిజ్ ఒక్కసారిగా పేలిపోయింది. ఫ్రిజ్ పేలడంతో ఇంట్లోని వస్తువులు అన్నీ కాలిపోయాయి, ఇల్లంతా పొగలు వ్యాపించడంతో ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు.

మంటలను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించాయని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఇక ఫ్రిజ్ ప్రమాదాలకు కంప్రెసర్ పై ఒత్తిడి కారణం అని నిపుణులు చెబుతున్నారు. ఏ మాత్రం తేడా వచ్చినా మెకానిక్ కు చూపించి రిపేర్ చేయించాలని సూచిస్తున్నారు. ఫ్రిజ్ లను గోడలకు మరీ అతుక్కుపోయేలా పెట్టకుండా కాస్త దూరంగా ఉండేలా చూడాలని సూచిస్తున్నారు.


## ఆయేషా మీరా కేసులో కీలక పరిణామం.. సిబిఐ రిపోర్టుపై తల్లిదండ్రుల అభ్యంతరాలు



ఏపీ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆయేషా మీరా కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కోర్టుకు సిబిఐ ఇచ్చిన రిపోర్టుపై తల్లిదండ్రులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కేసును స్వయంగా విచారణ జరిపించుకుంటారా అని ఆయేషా తల్లిదండ్రులను న్యాయమూర్తి అడిగారు. తమ దగ్గర డబ్బులు లేవని ఆయేషా తల్లిదండ్రులు తెలిపారు. 19 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా న్యాయం జరగలేదని చెప్పారు. దీంతో తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు. సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, సీబీఐ దర్యాప్తు సరిగా జరగలేదని ఆయేషా తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాగా 2007 డిసెంబర్ 27న విజయవాడ ఇబ్రహీంపట్నం శ్రీదుర్గా లేడీస్ హాస్టల్ లో అయేషామీరాపై అత్యాచారం చేసి హత్య చేశారు. బాత్ లో కత్తిపోట్లతో ఆయేషా నగ్న మృతదేహం పడి ఉంది. తన ప్రేమను కాదన్నందుకే ఈ గతి పట్టించానని హంతకుడు లేఖ వదిలివెళ్లారు. అప్పటి నుంచి కూడా ఈ కేసు దర్యాప్తు జరిగింది. ఈ కేసులో సత్యంబాబును అరెస్ట్ చేశారు. అయితే కోర్టు నిర్దోషిగా తీర్పు ఇచ్చింది. దీంతో సత్యంబాబు జైలు నుంచి విడుదల అయ్యారు. దీంతో కేసు మళ్లీ మొదటి వచ్చింది. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగూతనే ఉంది. సీబీఐ సైతం తన రిపోర్టును కోర్టుకు సమర్పించింది. ఈ రిపోర్టుపై ఆయేషా మీరా తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం

# విశాఖ బీచ్ రోడ్ పరిధిలో 'నో ఫ్లయింగ్ జోన్' అమలు



ఏపీ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విశాఖలో ఈ నెల 19 వరకు నిర్వహించనున్న ఐఎఫ్ఆర్, మిలాన్, ఐయాన్స్ కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్ కార్యక్రమాల నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నగరంలో డ్రోన్ల ఎగురవేతపై ఈ నెల 20వ తేదీ వరకు నిషేధం విధించినట్లు ప్రకటించారు. బుధవారం నుంచి 20వ తేదీ వరకు నగరంలోని బీచ్ రోడ్ పరిధితో పాటు శివారు ప్రాంతాల్లో కూడా డ్రోన్ కెమెరాలు వినియోగించరాదని పోలీసులు హెచ్చరించారు.

టెంపరరీ రెడ్ జోన్ ప్రకటింపు


ఐఎన్ఎస్ డేగా నుంచి బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్ రోడ్డు వరకు సుమారు ఐదు కిలోమీటర్ల పరిధిని తాత్కాలిక రెడ్ జోన్‌గా ప్రకటించారు. ఈ ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రోన్ కెమెరాలు వినియోగించరాదని ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ హెచ్చరించారు

## యువతకు స్పీకర్ అయ్యన్న కీలక పిలుపు



ఏపీ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విద్యార్థులకు, యువతకు ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరి కోసం ఎన్నో సంక్షేమం కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పుడు ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తోంది. రాజకీయాల్లోకి రావాలని కోరుతోంది. ఇందుకోసం అసెంబ్లీలో జరిగే సమావేశాలను ప్రత్యక్షంగా తిలకించేందుకు అవకాశం కల్పించింది. ఇప్పుడు తాజాగా విద్యార్థులకు పోలవరాన్ని కూడా వీక్షించే అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులను పోలవరం కూడా తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తోంది. అటు యువతకు కూడా స్పీకర్ అయ్యన్న కీలక పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు పరిమితం కాకుండా యువత రాజకీయాల్లో రావాలన్నారు. ప్రజలకు సేవ చేయాలంటే నాయకత్వం స్వీకరించాలని ఆయన కోరారు. కాగా 300 మంది స్కూలు, కాలేజీ విద్యార్థులు బుధవారం రోజు అసెంబ్లీని సందర్శించారు.

## ఏపీలో ఏసీబీ రైడ్స్.. తప్పించుకుని పారిపోయిన ఎస్సై



ఏపీ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో వాత్సవాయి పోలీస్ స్టేషన్ లో సోదాలు నిర్వహించారు. అయితే ఈ దాడుల నుంచి ఎస్సై పరారయ్యారు. పోక్సో కేసులో బాధితుల నుంచి ఎస్ఐ లంచం డిమాండ్ చేశారు. దీంతో అధికారులను బాధితులు ఆశ్రయించారు. ఇప్పటికే భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు ఆధారాలు సైతం అధారాలు అందించారు. దీంతో పక్కా స్కెచ్ వేసి పోలీస్ స్టేషన్‌పై రైడ్స్ చేశారు. అయితే తనిఖీలకు ముందే కానిస్టేబుల్‌కు సమాచారం అందింది. వెంటనే ఎస్సైకు చెప్పడంతో ఆయన ఎస్కేప్ అయ్యారు.

## వైరా చైర్పర్సన్ కాపా చంద్రకళను మర్యాదపూర్వకంగా కలిసిన, ఖమ్మం టి.ఎం.ఎస్.ఆర్.యు సబ్ యూనిట్



ఖమ్మం/వైరా, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): వైరా లో జరిగిన మున్సిపల్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలుపొంది, వైరా మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకున్న, డాక్టర్ కాపా చంద్రకళ ను , ఖమ్మం నగరానికి చెందిన తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కాపా చంద్రకళను కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి, అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పేరాల సంపత్ మాట్లాడుతూ, కాపా చంద్రకళ వైద్యరంగంలో వైరా మరియు చుట్టుపక్కల ప్రాంతాలకు ఎంతోమందికి సేవలు చేస్తూ, రాజకీయ రంగంలోకి అరంగ్రేటం చేసి, సామాన్య మానవులకు కూడా, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సేవ రంగంలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి, యాసిన్, కృష్ణ నీలకుమార్, విజయేందర్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మునిసిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి మూణి బాణి జ్ఞాపకార్థంగా బట్టల పంపిణీ



ఖమ్మం/ఏదులాపురం, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 6, 25, 26 వార్డులలో పనిచేసే 17 మంది శానిటేషన్ సిబ్బంది కి, కీర్తిశేషులు మూణి బాణి జ్ఞాపకార్థంగా వారి కుమారులు మూడు వెంకటేశ్వర్లు, వృత్తిరీత్యా ఉపాధ్యాయులు, మునిసిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు అయినటువంటి 17 మందికి, రెండు జతల బట్టలు, తెలంగాణ టెస్కో ఆప్కో వస్త్రాలయం నుండి, 26,000 రూపాయల విలువగల బట్టలను, ఆదిలాపురం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది శానిటేషన్ ఇన్స్పెక్టర్ పిల్లి శ్రీనివాస్, దామల్ల కిరణ్ మరియు 6,25,26 వార్డుల జవాన్ బానోత్ హస్సేన్ మరియు కుటుంబ సభ్యులు, మూడు వెంకటేశ్వర్లు, ధర్మాబాయి చందూలాల్ వారి కుమారులు పాల్గొన్నారు.

## ఎంపీ కడియం కావ్యకు వేం నరేందర్ రెడ్డి అభినందనలు





మహబూబాబాద్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకంగా వ్యవహరించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తొర్రూరు మున్సిపాలిటీ విజయంలో ఆమె పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరి బావ మరణం నేపథ్యంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మహబూబాబాద్‌కు వెళ్తున్న సమయంలో ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణిస్తుండగా, రెడ్డియాల పర్యటనలో ఉన్న వేం నరేందర్ రెడ్డిని అనుకోకుండా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాహనాలను ఆపి పరస్పరం పలకరించుకుని కొద్దిసేపు ముచ్చటించారు. అనుకోని ఈ భేటీపై వేం నరేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జీవిత చరిత్ర పాఠ్యాంశంగా చేర్చాలి

## రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్



ఖమ్మం, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): లంబాడీలా ఆరాధ్యుడు, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను, భవిష్యత్ తరాలకు అందజేసేందుకు గాను, ఒక పాఠ్యాంశం గా చేర్చాలని రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్ అన్నారు. వీరనారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో, బుధవారం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రు నాయక్ అధ్యక్షతన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ, లంబాడీల ఐక్యతకు వారి సంస్కృతి, సాంప్రదాయ రక్షణకు సేవాలాల్ జీవితాంతం పాటుపడ్డారని కొనియాడారు. బంజారాస్ పేరుతో దేశంలో దేశ దిమ్మరులుగా వలసలు పోతూ , జీవించే లంబాడీలకు ఒక దిశ నిర్దేశాన్ని కల్పించిన మహనీయుడు, సామాజిక విప్లవకారుడు సేవాలాల్ అని పేర్కొన్నారు. తండాల లో నేడు స్థిర నివాసం ఏర్పరచూ జీవిస్తున్న లంబాడీలు ప్రస్తుతం సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారంటే సేవాలాల్, లంబాడి జాతికి చేసిన సేవలే కారణమన్నారు. లంబాడీల అభివృద్ధికి అభ్యున్నతికి ఆయన అనేక నైతిక అంశాలలో చూపిన మార్గం సదా అనుసర అనుసరణీయమన్నారు. అటువంటి మహనీయుడి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను, ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సూచించారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ తమ సంఘం లంబాడీల హక్కుల సాధన తో పాటు, వారి సంస్కృతి,సాంప్రదాయాలను పరిరక్షిస్తూ, సంత్ సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నాం అంటూ సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, జిల్లా కార్యదర్శి స్పందన, న్యాయ సలహాదారులు షేక్. నజీమా, సహాయ కార్యదర్శి షరీఫా బేగం, ఆఫీస్ ఇంచార్జి బానోతు కృష్ణవేణి, జిల్లా ఉపాధ్యక్షురాలు బి.జ్యోతి, సలహాదారులు కే.లక్ష్మి , శృతి, న్యాయవాది వి.లక్ష్మీనారాయణ , బహుజన జే.ఏ.సీ , సావిత్రిబాయి పూలే కమిటీల నాయకులు దాసరి శ్రీనివాస్, నకరికంటి సంజీవరావు, బి.వెంకటేశ్వర్లు, సురభి నాయక్, వీరన్న నాయక్, శ్రీనివాస చారి, ప్రకాష్, రవీందర్,వనాగేశ్వరావు, రమేష్, జాన్ భీ, త్రివేణి, వెంకటనారాయణ, సరోజని, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణంలో అంబరానంటిన కాంగ్రెస్ సంబరాలు

- భారీ ర్యాలీతో విజయోత్సవ సంబరాలు
- ప్రజాపాలనే గెలిచింది - ఝాన్సీ రెడ్డి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరాజేందర్ రెడ్డి







తొర్రూరు, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లతో భారీ ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సంబరాలను అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాపక్షమే గెలిచిందని పాలకుర్తి ప్రజలు తెలివైన వారిని మున్సిపల్ ఎన్నికల్లో దాన్ని నిరూపించారని సందర్భంగా వారు అన్నారు ర్యాలీ సందర్భంగా గెలిచిన కౌన్సిలర్లు చైర్మన్ వైస్ చైర్మన్ లు వీరిని గజమాలతో సత్కరించారు ఈ సందర్భంగా తొరూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా జరిగిన విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు ఊపుతూ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ సీపీఐ అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా “జై యశస్విని రెడ్డి”, “జై ఝాన్సి రెడ్డి” అంటూ మార్మోగిన నినాదాలు పట్టణమంతా రాజకీయ ఉత్సాహాన్ని రేకెత్తించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. నియోజకవర్గం మా కుటుంబం ప్రజలు సంతోషంగా ఉండలనేదే మా సంకల్పం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొరూర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలను అభినందించి, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద ఈ విజయోత్సవ కార్యక్రమం తొరూర్ పట్టణంలో రాజకీయ ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో పిఎడి సమస్య వచ్చిన వారికి వరల్డ్ క్లాస్ స్థాయిలో ఎండో వాస్కులర్ టెక్నిక్ ద్వారా చికిత్స

ఖమ్మం, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ శ్రీ కాంత్ రాజు ఎంబిబిఎస్, ఎం.ఎస్ ( జనరల్ సర్జరీ ), డి.ఎన్.బి (వాస్కులర్ సర్జరీ ), కన్సల్టెంట్ వాస్కులర్ అండ్ ఎండో వాస్కులర్ సర్జన్ ఫుట్ కేర్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ, హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పి.ఏ.డి సమస్య వచ్చిన వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ప్రొసీజర్ తో, అత్యాధునిక సదుపాయాలతో, అతి తక్కువ ఖర్చుతో వరల్డ్ క్లాస్ స్థాయిలో ఎండో వాస్కులర్ టెక్నిక్ ద్వారా వైద్యం అందిస్తున్నాం అన్నారు. ఈ ప్రొసీజర్ ను నిడిల్ పంచర్ ద్వారా జస్ట్ వైర్లు పాస్ చేస్తారు. ఎక్కడ కూడా ఒక్క కోత కూడా కనబడదు ఎటువంటి మత్తుమందు ఇవ్వకుండా పేషంట్ స్పృహలో ఉన్నప్పుడే చేస్తారన్నారు. ఆ తర్వాతకి యధా విధంగా అన్ని పనులు చేసుకోవచ్చు అని తెలిపారు. కాళ్లకు సంబంధించిన ఫిజికల్ యాక్టివిటీ వ్యాయామం చేయడం, దుమ్మపానం , మద్యపానాలకు దూరంగా ఉండటం వల్ల ఆపరేషన్ ద్వారా వచ్చే ఫలితాన్ని ఎక్కువకాలం అనుభవించగలరని పేర్కొన్నారు. యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉండటం వల్ల ఇప్పటివరకు, ప్రతి నెల సుమారు 100 నుంచి 150 మంది పేషెంట్లను రికవరీ చేసి పంపిస్తున్నామన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి షుగరు కంపల్సరిగా ఉంటుందని, షుగర్ ఉండే వంద మందిలో 30 మందికి పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పి.ఏ.డి) సమస్య ఉంటుందన్నారు. ఈ సమస్య వచ్చిన వారిలో మూడు రకాల సింటమ్స్ చూపిస్తుంది. మొదటిది నడిచేటప్పుడు పిక్కలు బాగా పట్టుకుని, భరించరని నొప్పితో ఏటువంటి పని చేసుకోలేరు , రెండవది పాదాలలో భరించరాని నొప్పితో నిద్ర పట్టక, మనిషి ఆత్మహత్య చేసుకోవాలనే స్థితిలో ఉంటాడు, మూడవది మానని గాయాలు కాళ్లలో అవడం, కాళ్లలో ఒక భాగం నల్లగా మారడం, కుళ్ళిపోవడం , దుర్వాసన రావడం వంటి లక్షణాలు ఉంటాయి. అలా ఉన్నప్పుడు వెంటనే వాస్కులర్ సర్జన్ డాక్టర్ ను కలిసి సలహా సూచనలు తీసుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి డాప్లర్ టెస్ట్, సిటీ యాంజియోగ్రామ్ టెస్టు లు, చేపించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రత బయటపడుతుందన్నారు. ఈ వ్యాధిని సీరియస్ గా తీసుకుని వీళ్ళెంతవరకు, చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఒకేసారి రెండు కాళ్ళకు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. ఇది ఎక్కువగా తంబాకు, సిగరెటు, మద్యపానం తీసుకునే వారికి మరియు ఉభయ కాయం, ఉన్న వారికి ఈ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు. ఈ సమస్య వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేస్తే, ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది, లేదా కాళ్లు గాని వేలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనిని లెగ్ ఎటాక్




అంటారని పేర్కొన్నారు. హార్ట్ బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ ఎలా వేస్తామో, అదేవిధంగా కాళ్లలో బ్లాక్ అయినా రక్తనాళాలకు బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ వేస్తారన్నారు. దాన్ని గుర్తించి తగిన వైద్యం అందించి కాళ్లలో తగిన రక్త సరఫరా పెంచడం ద్వారా వారి యొక్క ప్రాణాలు , కాళు ,, వేళ్ళు కాపాడుకోగలుగుతాం. ఎక్కువ శాతం షుగర్ పేషెంట్ కు కాళ్లకు ఒకచోట పుండు అయి దాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల, ఈ సమస్యలు ఏర్పడుతుందన్నారు. ఎవరైనా గుండె కు ప్రాధాన్యత ఇస్తారు గానీ, కాళ్లకు ఇవ్వలేకపోతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హై టెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ డి.బాలరాజు, టీమ్ లీడర్ కే.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోజు స్ట్రాబెర్రీలను తినడం వల్ల కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



హెల్త్ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మన ఆరోగ్యానికి మేలు చేసే పండ్లల్లో స్ట్రాబెర్రీలు ఒకటి. ఇవి అనేక పోషకాలతో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో విటమిన్ సి, మాంగనీస్, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మెదడు పనితీరును పెంచడంలో, జీర్ణక్రియకు ఇలా అనేక రకాలుగా స్ట్రాబెర్రీలు మనకు సహాయపడతాయి. ఆహారంలో భాగంగా స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

గుండె ఆరోగ్యానికి..

స్ట్రాబెర్రీల్లో విటమిన్ సి, ఆంథోసైనిన్లు, ఎలాజిక్ ఆమ్లం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి ఫ్రీరాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. స్ట్రాబెర్రీల్లో ఫైబర్, ఫ్లేవనాయిడ్లు, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే స్ట్రాబెర్రీల్లో మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి మెదడు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి ఫ్రీరాడికల్స్ వల్ల మెదడు కణాలు దెబ్బతినకుండా కాపాడడంలో సహాయపడతాయి. దీంతో అభిజ్ఞా క్షీణత ప్రమాదం తగ్గుతుంది. దీర్ఘకాలిక మెదడు సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయి.

కంటి సమస్యలకు..

అదే విధంగా స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయసు పైబడడం వల్ల వచ్చే మాక్యులర్ క్షీణత ప్రమాదం తగ్గుతుంది. దృష్టి సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. స్ట్రాబెర్రీల్లో శోథ నిరోధక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలో దీర్ఘకాలిక వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. స్ట్రాబెర్రీల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

అలాగే స్ట్రాబెర్రీలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ను కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. ఇక స్ట్రాబెర్రీల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ప్రేగు కదలికలు మెరుగుపడతాయి. మలబద్దకం తగ్గుతుంది. ఈ విధంగా స్ట్రాబెర్రీలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

# వంటల్లో వేసే కొత్తిమీరను పక్కన పడేయకండి.. దీంతో కలిగే లాభాలు ఇవే..!



హెల్త్ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సాధారణంగా చాలా మంది వంటలు చేసిన తరువాత అవి మరింత ఆకర్షణీయంగా కనిపించడానికి చివర్లో కొత్తిమీరను వేస్తూ ఉంటారు. కొత్తిమీర వేయడం వల్ల వంటలు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వంటలు కూడా ఆహ్లాదకరమైన వాసన వస్తాయి. అయితే కొత్తిమీర కేవలం వంటలు ఆకర్షణీయంగా కనిపించేలా చేయడం మాత్రమే కాదు దీనిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కొత్తిమీరలో అనేక పోషకాలు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడం, జీర్ణక్రియ సాఫీగా సాగడం వంటి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. కొత్తిమీర ఆకులను తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


డయాబెటిస్ ఉంటే..

కొత్తిమీర ఆకులను తీసుకోవడం వల్ల డయాబెటిస్ తో బాధపడే వారికి మేలు కలుగుతుంది. దీనిలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే కొన్ని రకాల ఎంజైమ్ లు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే కొత్తిమీర తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ తో పాటు ఎక్కువ ఫైబర్ ను కలిగి ఉంటుంది. కనుక డయాబెటిస్ తో బాధపడే వారు దీనిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. నీటిలో కొత్తిమీర ఆకులను వేసి నానబెట్టి ఆ నీటిని తాగుతూ ఉండడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. కొత్తిమీర ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లు మన దరి చేరకుండా ఉంటాయి. ఈ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు కూడా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. తరచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడే వారు కొత్తిమీర ఆకులను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

చర్మ ఆరోగ్యానికి..

కొత్తిమీర ఆకులను తీసుకోవడం వల్ల అందమైన, ఆరోగ్యవంతమైన చర్మాన్ని మనం సొంతం చేసుకోవచ్చు. శరీరంలో ఆమ్లత్వం ఎక్కువవడం వల్ల చర్మం ఎర్రగా మారడం, గడ్డలు, మొటిమలు, దద్దుర్లు వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇటువంటి సమస్యలతో బాధపడే వారు కొత్తిమీరను తీసుకోవడం వల్ల ఆయా రకాల చర్మ సమస్యల నుండి ఉపశమనం కలుగుతుంది. కొత్తిమీర ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో ఆమ్లత్వం తగ్గుతుంది. తద్వారా చర్మ సమస్యలు తగ్గి చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కొత్తిమీర ఆకులను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. దీంతో ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా, శుభ్రంగా ఉంటుంది.

కొత్తిమీర గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో దోహదపడుతుంది. కొత్తిమీర మూత్రవిసర్జన కారకం కాబట్టి ఇది మన శరీరం నుండి అదనంగా ఉండే సోడియంను బయటకు పంపిస్తుంది. దీంతో అధిక రక్తపోటు తగ్గుతుంది. కొత్తిమీరను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఈ విధంగా కొత్తిమీర మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దీనిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.



# క్రీడలు





## 67 ఏళ్ల కల నిజమైంది.. తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్‌కు జమ్మూ కాశ్మీర్



స్పోర్ట్స్ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జమ్మూ కాశ్మీర్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. రంజీ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో బెంగాల్‌ను ఓడించి తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్‌లోకి ప్రవేశించింది. సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో నాల్గవ రోజు 126 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించారు. జమ్మూ కాశ్మీర్ క్రికెట్‌కు ఇది ఒక చారిత్రాత్మక క్షణం. ఈ విజయానికి నిజమైన హీరో ఆకిబ్ నబీ, ఈ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు, అందులో మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కూడా ఉన్నాయి. అబ్దుల్ బ్యాటింగ్‌తో కూడా తన వంతు పాత్ర పోషించాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 82 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో అజేయంగా 30 పరుగులు చేసి జట్టు ఈ కీలకమైన విజయాన్ని సాధించడంలో సహాయపడ్డాడు.

వాస్తవానికి ఫిబ్రవరి 16 సోమవారం వరకు జమ్మూ కాశ్మీర్, బెంగాల్ జట్ల మధ్య గట్టి పోటీగా భావించారు, ఫిబ్రవరి 17 మంగళవారం ఏకపక్ష పోరాటంగా మారింది. జమ్మూ కాశ్మీర్ ఫాస్ట్ బౌలర్లు అకిబ్ నబీ దార్ (4/36), సునీల్ కుమార్ (4/27) అకస్మాత్తుగా మ్యాచ్‌ను మలుపు తిప్పి తమ జట్టును తొలి రంజీ ట్రోఫీ ఫైనల్‌కు తీసుకెళ్లారు. అద్భుతంగా బౌలింగ్ చేయడంతో రెండో ఇన్నింగ్స్‌లో బెంగాల్ 99 పరుగులకే ఆలౌట్ అయింది.

జమ్మూ కాశ్మీర్ జట్టుకు కేవలం 126 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేశారు, నాలుగో రోజు ఇంకా 83 పరుగులు మాత్రమే అవసరం, వంశ్ శర్మ అజేయంగా 43 పరుగులు, అబ్దుల్ సమద్ అజేయంగా 30 పరుగులు చేయడంతో ఈ విజయాన్ని సాధించారు. ఈ మ్యాచ్‌లో కాశ్మీర్ తొలి ఇన్నింగ్స్ 302 పరుగులకు ముగిసింది. మహమ్మద్ షమీ తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగులకు 8 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 1 వికెట్ పడగొట్టాడు. బెంగాల్‌పై ఈ విజయంతో, జమ్మూ అండ్ కాశ్మీర్ భారత్ లోని అతిపెద్ద ఫస్ట్-క్లాస్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్‌కు చేరిన హిమాలయ ప్రాంతం నుండి తొలి జట్టుగా అవతరించింది.

## శ్రీలంకకు ఊహించని షాక్.. వరల్డ్‌కప్ నుంచి యార్కర్ కింగ్ ఔట్..!



స్పోర్ట్స్ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పొట్టి ప్రపంచకప్‌లో నాకౌట్ దశకు సమయం దగ్గర పడింది. లీగ్ దశలో మాదిరిగానే సూపర్ 8లోనూ అదరగొట్టాలని పట్టుదలతో ఉన్నాయి. అంతలోనే శ్రీలంకకు ఊహించని షాక్ తగిలింది. ఇప్పటికే ప్రధాన పేసర్ ఇషాన్ మలింగ, స్పిన్నర్ వనిందు హసరంగ సేవల్ని కోల్పోయిన లంక.. నాకౌట్ దశకు ముందే యువ పేసర్ మథీశ పథిరన సేవల్ని కోల్పోనుంది. కాలి పిక్క కండరాలతో బాధ పడుతున్న పథిరన టోర్నీ నుంచి వైదొలిగాడని బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ తెలిపాడు. గ్రూప్ బీలోని శ్రీలంక లీగ్ దశ మూడో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడింది. ఈ మ్యాచ్‌లోనే పథిరన ఎడమ కాలి నొప్పితో బాధపడ్డాడు. నాలుగు బంతులు వేసిన తర్వాత అతడు కాలు పట్టుకొని విలవిలలాడాడు. ఫిజియో వచ్చి పరీక్షించినా ఉపశనమం లేకపోవడంతో మైదానం వీడాడు. ఆ తర్వాత అతడు బౌలింగ్‌కు రాలేదు. దాంతో.. గాయం తీవ్రత పెద్దదే అనుకున్నారంతా. అనుకున్నట్టే.. పథిరన వరల్డ్‌కప్‌లో కీలక మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం లేదు. గురువారం జింబాబ్వేతో మ్యాచ్ ఉన్నందున బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ మాట్లాడుతూ పథిరన ఆరోగ్యంపై అప్‌డేట్ ఇచ్చాడు. 'ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో గాయపడిన పథిరన ఇంకా కోలుకోలేదు. టోర్నమెంట్‌లో తదుపరి మ్యాచ్‌లు ఆడేందుకు అతడు ఫిట్‌గా లేడు. వరల్డ్‌కప్ నుంచి పథిరన వైదొలిగాడని అధికారికంగా ప్రకటించలేదు. త్వరలోనే శ్రీలంక క్రికెట్ ఈ విషయాన్ని వెల్లడిస్తుంది. ప్రస్తుతానికైతే అతడి స్థానంలో ఎవరిని తీసుకోవాలి? అనేది ఇంకా నిర్ణయించలేదు' అని విక్రమ్ రాథోడ్ పేర్కొన్నాడు. యార్కర్లతో వికెట్లు పడగొట్టే పథిరన నాకౌట్ మ్యాచ్‌లకు దూరమవ్వడం ఆతిథ్య జట్టుకు పెద్ద లోటే. సూపర్ 8లో న్యూజిలాండ్, ఇంగ్లండ్, పాకిస్థాన్‌తో లంక తలపడనుంది.

## పాకిస్తాన్‌లో ట్రెండింగ్ లో ఇషాన్ కిషన్.. హైట్, గర్ల్ ఫ్రెండ్ గురించి తెగ వెతికేస్తున్నారుగా





స్పోర్ట్స్ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌ను 61 పరుగుల తేడాతో ఓడించి భారత్ చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో, ఇషాన్ కిషన్ 40 బంతుల్లో 77 పరుగులు చేసి మ్యాచ్ హీరోగా నిలిచాడు. ఇషాన్ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి, ఇది మ్యాచ్ స్థితినే మార్చేసింది. ఇషాన్ దూకుడు బ్యాటింగ్ ముందు పాకిస్తాన్ బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు. ఈ విజయం టోర్నమెంట్ చరిత్రలో పరుగుల పరంగా అతిపెద్ద విజయాలలో ఒకటిగా నిలిచిపోయింది. మ్యాచ్ తర్వాత, ఇషాన్ కిషన్ సరిహద్దు దాటి కూడా చర్చనీయాంశంగా మారాడు.

మ్యాచ్ సమయంలో, తరువాత ఇషాన్ కిషన్ పాకిస్తాన్‌లో ట్రెండ్ అయ్యాడు. గూగుల్ ట్రెండ్స్ ప్రకారం, అతని పేరుకు సంబంధించిన అనేక ప్రశ్నలు సెర్చ్ చేశారు. "ఇషాన్ కిషన్ ఎత్తు ఎంత?" "అతని వయస్సు ఎంత?" వంటి ప్రశ్నలు ట్రెండ్ అయ్యాయి. "గర్ల్ ఫ్రెండ్ ఎవరు?", "భార్య?", "కుటుంబం", "మతం" వంటి ప్రశ్నలు కూడా ట్రెండ్ అయ్యాయి. ప్రజలు ఇషాన్ నికర విలువ, ఆస్తుల గురించి కూడా సెర్చ్ చేశారు. ఇషాన్ బ్యాటింగ్‌పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపించారు.

పాకిస్తానీ యూజర్లు ఇషాన్ ఇన్నింగ్స్‌ను అద్భుతంగా ప్రశంసించారు. ఓ యూజర్ సోషల్ మీడియాలో "ఐదున్నర అడుగుల పొడవైన బాలుడు మొత్తం జట్టుకు కీలకంగా మారాడని కామెంట్ చేశాడు. "ఇషాన్ కిషన్ గర్ల్ ఫ్రెండ్ ఎవరు?" అనే ప్రశ్న కూడా గూగుల్‌లో ట్రెండ్ అయింది. మీడియా నివేదికల ప్రకారం, ఇషాన్ మోడల్ అదితి హుండియాతో రిలేషన్ షిప్ లో ఉన్నట్లు సమాచారం. అయితే, ఇద్దరూ తమ సంబంధాన్ని బహిరంగంగా ప్రకటించలేదు. పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ ఇషాన్‌ను మ్యాచ్ హీరో ఆఫ్ ది మ్యాచ్ అని పిలిచాడు. ఇతర బ్యాట్స్‌మెన్ ఇబ్బంది పడుతున్నప్పుడు, ఇషాన్ అద్భుతంగా రాణించాడని ప్రశంసించారు.

## జింబాబ్వే దెబ్బకు ఆసీస్ అబ్బా!




స్పోర్ట్స్ న్యూస్, 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జింబాబ్వే క్రికెట్ జట్టు ఐసీసీ టి20 వరల్డ్ కప్ లో సూపర్ 8 దశకు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఈ విజయంపై జట్టు కెప్టెన్ సికందర్ రాజా తాజాగా స్పందించాడు. ఈ విజయం పట్ల తాను ఎంతో వినమ్రంగా, కృతజ్ఞతతో ఉన్నానని చెప్పుకొచ్చారు. మా జట్టు లక్ష్యం కేవలం సూపర్ 8కు చేరుకోవడం మాత్రమే కాదని.. ప్రపంచ వేదికపై జింబాబ్వేకు మరింత గుర్తింపు, గౌరవం తీసుకురావడమే ప్రధాన ఉద్దేశమని అన్నాడు.

ఓమాన్‌పై విజయం, 2021 చాంపియన్ ఆస్ట్రేలియాపై అద్భుత ప్రదర్శన, అలాగే ఐర్లాండ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడం వంటి ఫలితాల నేపథ్యంలో జింబాబ్వే మొదటిసారి సూపర్ 8 దశకు చేరింది. దీనితో గ్రూప్ దీలో ఐర్లాండ్, ఆస్ట్రేలియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాయి. ఇకపోతే 2007 నుంచి 2016 వరకు ప్రతి టి20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశలోనే జింబాబ్వే నిష్క్రమించింది. 2021, 2024 ఎడిషన్లకు అర్హత సాధించలేకపోయింది. 2022లో సూపర్ 12 దశకు చేరినా, 12వ స్థానంతో ముగించింది. 1999 వన్డే ప్రపంచకప్‌లో ఐదో స్థానం జింబాబ్వేకు ఇప్పటివరకు ఉన్న ఉత్తమ ఫలితం.

శ్రీలంకలో మ్యాచ్‌లు ఆడుతున్న సమయంలో అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావడం తమకు అదనపు ఉత్సాహాన్నిచ్చిందని కెప్టెన్ రజా పేర్కొన్నారు. జింబాబ్వే క్రికెట్‌పై ప్రజలకు మళ్లీ నమ్మకం కలిగింది. మా ఆటతీరు వాళ్లలో ఆశను నింపిందని అన్నారు. అభిమానులు, మీడియా, దేశ ప్రజలందరూ ఒకటిగా నిలిస్తే జింబాబ్వే మరింత విజయాలు సాధించగలదని విశ్వాసం వ్యక్తం చేసాడు. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధించడం ఒక 'టిక్క్ ఇన్ ది బాక్స్' మాత్రమేనని.. కానీ పూర్తి లక్ష్యం ఇంకా ముందుందని రజా స్పష్టం చేశారు.

ఇక ఐర్లాండ్ తో జరగాల్సిన వర్షం కారణంగా ఆట రద్దవడంతో జింబాబ్వే అభిమానులు పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అయితే ఈ సంబరాల్లో కేవలం అభిమానులే కాదు.. జట్టు ఆటగాళ్లు కూడా పాడుతూ ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. కెప్టెన్ రాజాతో పాటు ఆటగాళ్లు, సిబ్బంది, అభిమానులు కూడా పాటలు పాడుతూ వారి ఆనందాన్ని పంచుకున్నారు.

క్రాంతి KR TV
గురువారం 19 ఫిబ్రవరి 2026

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## విజయ్ -రష్మిక పెళ్లి

### కానీ వాటికి నో ఎంట్రీ!



టాలీవుడ్ ఇండస్ట్రీలో బ్యూటిఫుల్ హీరోయిన్ రష్మిక మందాన, యంగ్ హీరో విజయ్ దేవరకొండ పెళ్లి చేసుకోబోతున్న సంగతి తెలిసిందే. చాలా రోజులుగా సీక్రెట్ గా రిలేషన్ లో ఉన్న ఈ జంట.. ఈ నెల చివరలో పెళ్లి పీటలు ఎక్కబోతోంది. ఫిబ్రవరి 26వ తేదీన విజయ్ దేవరకొండ, రష్మిక వివాహం జరగబోతున్నట్లు తెలుస్తోంది. ఉదయ్‌పూర్ వేదికగా వీళ్ల జంట పెళ్లి చేసుకోబోతుందట. ఈ మేరకు పెళ్లి కార్డు కూడా వైరల్ గా మారింది. చాలా గోప్యంగా ఈ వివాహం జరుగుతోంది. కానీ రిసెప్షన్ మాత్రం హైదరాబాద్ లో గ్రాండ్ గా చేయబోతున్నారట.

మార్చి 4వ తేదీన హైదరాబాద్ వేదికగా విజయ్ దేవరకొండ, రష్మికల రిసెప్షన్ నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ పెళ్లి నేపథ్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే, ఈ నెల చివరలో పెళ్లి చేసుకోబోతున్న విజయ్ దేవరకొండ, రష్మిక జంట గురించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నో ఫోన్ పాలసీని తెరపైకి తీసుకువచ్చేందుకు ఈ జంట నిర్ణయం తీసుకుందట. పెళ్లికి సంబంధించిన ఫోటోలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారట.

పెళ్లికి వచ్చిన అతిథులు ఫోటోలు తీయకుండా కండిషన్లు పెట్టబోతున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే పెళ్లి పూర్తయిన తర్వాత తమ సోషల్ మీడియా వేదికగా ఫోటోలను పంచుకునేందుకు నిర్ణయం తీసుకుందట విజయ్, రష్మిక జంట. కానీ గెస్టులు మాత్రం ఫోటోలు తీయకుండా నో ఫోన్ పాలసీ తెరపైకి తీసుకు వచ్చినట్లు పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది.

## నిర్మాతగా నిత్యా మీనన్



ప్రముఖ నటి, జాతీయ అవార్డు గ్రహీత నిత్యా మీనన్ తన సినీ ప్రయాణంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. నటిగా ఇప్పటికే విభిన్న పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారం ఎత్తుతున్నారు. 'కేయూరి ప్రొడక్షన్స్' పేరుతో తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియోలో తన నిర్మాణ సంస్థ లక్ష్యాలు, దృక్పథం గురించి నిత్యా మీనన్ స్పష్టత ఇచ్చారు. కేవలం వాణిజ్య పరమైన సినిమాలకే పరిమితం కాకుండా, బలమైన కథా నేపథ్యం ఉన్న చిత్రాలు, లోతైన భావోద్వేగాలను కలిగించే పాత్రలు, సమాజంపై ప్రభావం చూపగల కథాంశాలకే తన బ్యానర్ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

సినిమా అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, అది ప్రేక్షకులతో ఒక భావోద్వేగ బంధాన్ని ఏర్పరచే శక్తి కలిగిన మాధ్యమమని ఆమె అభిప్రాయపడ్డారు. గత ఏడాది వరుసగా మూడు విభిన్న చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన నిత్యా, ఇప్పుడు నిర్మాతగా కూడా తన ముద్ర వేయాలని సంకల్పించుకున్నారు. ప్రస్తుతం ఈ బ్యానర్ కింద ఎలాంటి ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించకపోయినా, ముందుగా తనకు ఉన్న నటనా కమిట్‌మెంట్‌లను పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. నటిగా కొనసాగుతూనే, అభిరుచి గల నిర్మాతగా కూడా బాధ్యతలు నిర్వహించనున్నారు.

విభిన్న కథలను ఎంచుకోవడంలో, ప్రయోగాత్మక పాత్రలను పోషించడంలో నిత్యా మీనన్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఇదే ధోరణిని నిర్మాతగా కూడా కొనసాగిస్తారని, కొత్త తరహా కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తారని చిత్ర పరిశ్రమ వర్గాలు విశ్వసిస్తున్నాయి. ఆమె ప్రారంభించిన ఈ కొత్త నిర్మాణ సంస్థ భవిష్యత్తులో కంటెంట్ ఆధారిత, నాణ్యమైన సినిమాలకు వేదికగా మారే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## నిర్మాతగా ఇక నా పని అయిపోయింది



టాలీవుడ్‌లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్న నటి మంచు లక్ష్మి. నటన, హోస్టింగ్ మాత్రమే కాకుండా నిర్మాణ రంగంలోనూ ఆమె తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అయితే, తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు ఫిలిం నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. ప్రొడ్యూసర్‌గా తన కెరీర్‌కు ముగింపు పలికినట్లు ఆమె కుండబద్దలు కొట్టారు.

మంచు లక్ష్మి నటిగా ఎన్నో విభిన్న పాత్రల్లో మెప్పించినప్పటికీ, నిర్మాతగా మాత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే తాజాగా జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆమె తన ఆవేదనను పంచుకుంటూ.. 'నిర్మాతగా నా జీవితంలో ఆ అధ్యాయం ముగిసిపోయింది. ఐదేళ్ల క్రితం నేను నిర్మించిన ఒక సినిమా మిగిల్చిన నష్టాలు ఇప్పటి వరకు నన్ను కోలుకోకుండా చేశాయి. ఆ సినిమా వల్ల వచ్చిన అప్పులను నేను ఇప్పటికీ కట్టుకుంటూనే ఉన్నాను. అందుకే ఇకపై నేను కేవలం నటనపైనే పూర్తి దృష్టి పెట్టలనుకుంటున్న. అంతే కానీ మళ్ళీ సినిమాలు నిర్మించే సాహసం మాత్రం చేయను. అందుకే ఇప్పుడు ఎవరైనా నా దగ్గరకు స్క్రిప్ట్ పట్టుకొని వస్తే, ముందుగా "నిర్మాత ఎవరు?" అని అడుగుతున్నా, నిర్మాత ఉన్నప్పుడే నాతో మాట్లాడమని చెప్తున్నా'అని ఆమె తెలిపారు. అంటే ఒక సినిమా ఫెయిల్యూర్ ఒక వ్యక్తి ఆర్థిక స్థితిని ఎలా దెబ్బతీస్తుందో మంచు లక్ష్మి మాటలో స్పష్టంగా తెలుస్తోంది . ప్రస్తుతం ఆమె ఇతర భాషా చిత్రాలతో పాటు వెబ్ సిరీస్‌లలో నటిస్తూ బిజీగా గడుపుతున్నారు.

## సూర్యపై మమితా బైజు

## వైరల్ కామెంట్స్



ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే మంచి క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్స్‌లో మలయాళ తార మమితాబైజు ఒకరు. 'ప్రేమలు'తో ఒక్కసారిగా ఫేమస్ అయిన మమితా.. ప్రస్తుతం కోలీవుడ్, టాలీవుడ్, మాలీవుడ్‌లో ఆఫర్లు అందుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రజెంట్ కోలీవుడ్ స్టార్ సూర్యతో ఓ సినిమా చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సూర్యపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'సూర్య, నేను 'సూర్య46' షూటింగ్‌లో చాలా సరదాగా గడిపాం. సూర్య సార్ ఎప్పుడూ స్పెషల్ కాఫీ తాగుతుంటారు. అది చాలా చాలా బాగుంటుంది. నేను ఆయన అసిస్టెంట్లను ఏ కాఫీ తాగుతున్నారో అడిగేదాన్ని. ఒకసారి నేను అడిగడం చూసిన సూర్య షూటింగ్ పూర్తయ్యే వరకు ప్రతిరోజూ ఆ కాఫీ నేను కూడా తాగేలా చూసుకున్నారు. ఇది చిన్న విషయమే కావచ్చు కానీ నాకు చాలా పెద్ద విషయం' అని తెలిపింది. కాగా.. సూర్య, మమితా జంటగా నటిస్తున్న చిత్రం 'సూర్య46'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రాబోతున్న ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు జి.వి. ప్రకాష్ సంగీతం అందిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. 2026 జూలైలో రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది.

Printed, Published and owned by ----------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com